ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

గురువారం 03-07 -2025 సంపుటి: 27 సంచిక: 91 | Thursday 03 -07- 2025 Vol.No 27 Issue No .91 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA www.visionandhra.in


## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే ప్రమాదంలో 40 మంది మృతి..
- 33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన





సంగారెడ్డి,జులై2 : పాశ మైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయ పడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు మిగతా2లో..

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్



- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

హైదరాబాద్,జులై 2 : ‍ఃరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ మిగతా2లో..



## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ది
- పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి



హైదరాబాద్,జులై 2 : ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మిగతా2లో..

## పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ



హైదరాబాద్,జులై 2 :సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, మిగతా2లో..

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

- అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్



హైదరాబాద్,జులై2 : బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రే మిగతా2లో..

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు



సంగారెడ్డి,జులై2 : సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు మిగతా2లో..

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్



- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్,జులై 2 : ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడిం చారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మిగతా2లో..

## పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్



- ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం
- స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు
- తుమ్మిశిల ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు

చిత్తూరు,జులై 2 : రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు. 'అభివృద్ధి, సంక్షేమం రెండూ మిగతా2లో..



## ఎపి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్



- ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

భీమవరం,జులై2: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాల్జేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా.. జగన్ ఐదేళ్ల పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో విస్తృతమైన సంక్షేమ అజెండాను ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో రెండు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రెండు పథకాల గురించి కీలక ప్రకటన చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఏడాది మిగతా2లో..



## హిమాచల్‌లో భారీ వర్షాలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది
- 51 మంది మృతి చెందినట్లు ప్రకటన

చండీఘడ్,జులై 2 : హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ం మిగతా2లో..

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

ంవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. ÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్

టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్ని స్తున్నామని అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రే యుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమిం చామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసి

ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎం ఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్

మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు,వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటిం చారు. అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబో తున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై వివరిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ప్రజలు తమది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని పేర్కొన్నారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ4ను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.

# తెలంగాణలో విస్తారంగా వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్,జులై 2 :తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌడ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

# మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర





వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూబాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లా డుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృత దేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడిం చారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు


మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకు ముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు.

ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

# పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థల ను నాశనం చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజక వర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపులేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం-హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి.రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. 1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లను, 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్‌మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుం దన్నారు. అలాగే పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో భారీ వర్షాలు



ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జ్గ÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# సంపాదకీయం

## జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మెెదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్య తరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించబోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పద్దాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

# ఉదయాదిత్య భవన్‌లో ప్రభుత్వ పథకాలపై సమీక్ష




నల్గొండ, జూలై 2(విజన్ ఆంధ్ర): నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఉదయాదిత్య భవన్‌లో ఈరోజు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమీక్షకు నల్గొండ జిల్లా మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి కూడా సమావేశంలో పాల్గొన్నారు. దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ కూడా ఈ ఉమ్మడి జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతిపై విస్తృతంగా చర్చించారు.

# ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని

**-విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి ఏడు శాతం కు పరిమితం**
**-రేవంత్ రెడ్డి కి రియల్ ఎస్టేట్ మీదున్న ప్రేమ విద్యావ్యవస్ట పై లేదు**
**-ప్రభుత్వ తీరుతో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరుగుతోంది ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై నియంత్రణ లేదు.**
**-విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖ మీద రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష చేయలేదు**
**-బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



నల్గొండ జులై 02(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం బి ఆర్వ ఎస్ వి బాట బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి 'బడి బాట' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేవరకొండ మోడల్ స్కూల్ సందర్శించి విద్యార్థుల సమస్యలు తేలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి ఏడు శాతం కు పరిమితం చేశారు అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి కి రియల్ ఎస్టేట్ మీదున్న ప్రేమ విద్యావ్యవస్ట పై లేదు అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ తీరుతో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరుగుతోంది ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై నియంత్రణ లేదు.విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖ మీద రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష చేయలేదు అని ఆయన అన్నారు.విద్యార్థుల సమస్యలపై బి ఆర్ ఎస్ వి పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.సమస్యలను పరిష్కరించే వరకు కూడా పోరాటం కొనసాగిస్తాం అని ఆయన అన్నారు.తెలంగాణలో విద్యావ్యవస్థను కేసీఆర్ బలోపేతం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది అని ఆయన అన్నారు .ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నారు..ఇప్పటివరకు దాదాపు 70 శాతం మంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేధని విద్యార్థులు తేలిపారు. ప్రభుత్వ%శీ% వెంటనే పుస్తకాలు, యూనిఫాంలు అంధచేయాలని, ఆహారం పరిశుబ్రంగా పెట్టలని డిమాండ్ చేసారు...ఈ కార్యక్రమములో బిఆర్ఎస్వీ మండల అద్యక్షులు పాత్లవాత్ లక్ష్మణ్, పంది హరికృష్ణ, కావటి వెంకటేష్, మహేష్, హరి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే



బి.మఠం, జూలై 2: (విజన్ ఆంధ్ర)బి.మఠం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలురు) తరగతి గదుల ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీఈజి అశోక్ కుమార్,మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. సహపంక్తి భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. గురుకుల పాఠశాలలో సరైన సమయానికి టిఫిన్, భోజనం అందజేస్తున్నారా? రుచిగా అందిస్తున్నారా? వారానికి రెండుసార్లు ఇచ్చే చికెన్ తగినంతగా ఇస్తున్నారా లేదా? వసతి గృహంలో బెడ్ షీట్స్ అందించారా లేదా అనే విద్యార్థులను కలెక్టర్ అడగగా విద్యార్థులు మేము అడిగినంతా అన్నం పెడతారని, కూరలు రుచికరంగా ఉంటాయని, బెడ్ షీట్స్ అందించారని ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వీరేష్ అనే విద్యార్థి కలెక్టర్ తో మాట్లాడుతూ.మాది కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామమని మా తల్లిదండ్రులు ఇటుక పనికి వెళ్లారని,తాను 9వ తరగతి చదువు తున్నానని, పెద్దయ్యాక మాథ్స్ టీచర్ అవుతానని కలెక్టర్ కి తెలుపగా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ బాగా చదువుకొని నువ్వు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు

# పంచాయతీ రాజ్ డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు

## పంచాయతీ రాజ్ ఈ ఎన్ సీ ఆఫీస్ లో అధికారులతో సమీక్షా జరిపిన ఎమ్మెల్యే జీఎస్సార్



భూపాలపల్లి జిల్లా 02 జూలై (విజన్ ఆంధ్ర): బుధవారం ఉదయం హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈ ఎన్ సీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ ఎన్ సీ కనకరత్నం, ఎస్ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈ లు, ఏఈ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నియోజకర్గంలో పలు గ్రామాలల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన గుత్తేదారులతో నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. రంగాపురం – రేపాకపల్లి గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈ ఎన్ సీ కి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈ ని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంతో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రం ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరం

**ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా స్వంత డబ్బులతో కుట్టు కేంద్రంకు ఐదు కుట్టుమిషన్లను అందచేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ**







శేరిలింగంపల్లి.జూలై 2 (విజన్ ఆంధ్ర): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో నల్లగండ్ల మహిళ సమైక్య అధ్యక్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి కుట్టు కేంద్రంను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ఉప్పలపాటి శ్రీకాంత్ శేరిలింగంపల్లి యు. సి.డి ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రం ను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చాలా శుభపరిణామం అని ,నా వంతు సహాయం గా నా స్వంత ఖర్చు తో కుట్టు కేంద్రం కు ఐదు కుట్టుమిషన్లను అందచేయడం జరిగినది అని, ప్రభుత్వం ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళలు కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని తెలియచేసారు. ప్రతి ఒక్క మహిళా కూడా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ,స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి పథకం అని , ఈ చక్కటి అవకాశం ను సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళ సోదరీమణులు ఆర్థికంగా ఎదగాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను అని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి వాళ్ల కాళ్లపై నిలబడడానికి ఆర్థిక స్వావలంభన కొరకై ఇందిరా మహిళ శక్తి కుట్టు కేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయి అని, మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని , మహిళ సాధికారికథకు కృషి చేస్తానని, మహిళ సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగధ సత్యనారాయణ, MD ఇబ్రహీం, విష్ణువర్ధన్ రెడ్డి ,సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి,రాజేందర్, కాజా, లక్ష్మణ్ మరియు యు సి డి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు మరియు స్వయం సహాయక సంఘాల యొక్క సభ్యులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రఘునాథపాలెంలో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం బ్యూరో , జూలై -02 ( విజన్ ఆంధ్ర ): నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయల కతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..




హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 2 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన పరకాల పట్టణానికి చెందిన ఏకు శ్రీవాణి కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారి మాట్లాడుతూ..శ్రీవాణి ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అని అన్నారు.ఈ ఘటనపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగకుండా పూర్తి విచారణ చేసి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో గురుకుల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయన్నారు.అయిన గాని ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. అదే విధంగా ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తో మాజీ ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు.గురుకుల పాఠశాలను ఒకసారి సందర్శించి మిగతా పిల్లలకు మనోధైర్యం కల్పించాలని,ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్ మరియు షీ టీమ్స్ మీద అవగాహన కలిగి ఉండాలి

## సిఐ మచ్చ శివకుమార్



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 2 ( విజన్ ఆంధ్ర ): సైబర్ జాగృతి దివస్ సందర్భంగా ఎస్ఆర్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ నందు సైబర్ క్రైమ్స్ మరియు షీ టీమ్స్ మీద సి ఐ శివకుమార్ అవగాహన కల్పించడం జరిగింది కళాశాల వద్ద గాని ఇన్స్టాల్ లో గాని హాస్టల్ వద్ద కానీ ఎవరైనా పోకిరిలు ఆకతాయిలు ఇవిటీజింగ్ చేస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని హనుమకొండ బ్లూ కోర్ట్ పోలీసులు మరియు షీ టీమ్స్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు, అదేవిధంగా ఫ్రాడ్ జాబ్ కాల్స్ వాట్సాప్ లింక్స్ బ్యాంకు ఓటిపిలు సైబర్ క్రైమ్ మీద అవగాహన కల్గి ఉండాలని విద్యార్థులు ను కోరారు విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి భవిష్యత్తులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు

## దోస్త్-2025 అడ్మిషన్ల ప్రక్రియ జూలై 5 తో ముగింపు

మహబూబాబాద్ (విజన్ఆంధ్ర) : స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దోస్త్-2025 అడ్మిషన్ల కోసం విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మరియు కళాశాలలో నిర్ధారణ తేదీలను పొడిగించిన వివరాల ప్రకారం మొదటి, రెండవ, మూడవ దశల్లో సీటు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ తేదీ 30 జూన్ 2025 నుండి 3 జులై 2025 వరకు, అలాగే ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 లలో ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకున్న విద్యార్థులు కళాశాలలో నిర్ధారణ చేసుకోవడానికి జులై 1, 2025 నుండి జులై 5, 2025 తో ముగుస్తున్నందున మూడు దశల్లో సీటు పొందిన విద్యార్థులు కళాశాలకు వచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం సీటు కన్ఫర్మ్ చేసుకుని తరగతులకు హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి తుమ్మలకు ఐ ఎన్ టి యు సి వినతి పత్రం



ఖమ్మం జూలై 2 (విజన్ ఆంధ్ర) :ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని , రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ INTUC ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాష్ట్ర వ్యవసాయ,సహకార & చేనేత శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా INTUC ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు అదే విధంగా ఎన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న ఆటో అడ్డాలు తొలగించాలని ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారు ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సిద్దల నగేష్ ,నగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజు తదితరులు పాల్గొన్నారు

## జైలునుంచి విడుదలయిన వంశీ

### బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో పిటిషన్

### ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రం




విజయవాడ,జులై 2 : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.మరోవైపు అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది. అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. అలాగే బెయిల్ రద్దు చేయాలన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది.

## పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, ప్రభుత్వం నుండి పూర్తి సహాయం సహకారాలు అందిస్తాం, విచారణకు ఆదేశం - PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ....





శేరిలింగంపల్లి ,జూలై 2 (విజన్ ఆంధ్ర ): పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన లో తీవ్రంగా గాయపడి హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడా లో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి దామోదర రాజానర్సింహ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి MBC చైర్మన్ జేరిపేటి జైపాల్ డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహ రెడ్డి కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ రాగం నాగేందర్ యాదవ్ జగదీశ్వర్ గౌడ్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి ఎండి మనీష్ గౌర్ ని అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని, తీవ్రంగా కలిచివేసింది అని . ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ నిమిషం నిమిషం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్వయంగా ఘటన స్థలాన్ని సందర్శించి, పూర్తి వివరాలపై ఆరా తీశారని , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కూడా సంఘటనా స్థలానికి వెళ్లారని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించామని, చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ఫ్యాక్టరీ స్థలంలో కూడా ప్రత్యేకంగా ఇంఛార్జీలను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదానికి సంబంధించి ఇప్పటికే విచారణ జరుగుతోందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 45 మంది మరణించారని, మరో 8 మంది ఈరోజు డిశ్చార్జి అవుతున్నారని తెలిపారు. పూర్తి ఆరోగ్యంతో కోలుకున్నాకే అందరినీ ఇళ్లకు పంపుతామని, ఎటువంటి లోపాలు లేకుండా చూస్తామని, మృతులకు సంతాపం తెలియచేస్తున్నాం అని, బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం అన్ని విధాలుగా అందుకుంటుంది అని తెలియచేసారు.



## మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ఆర్సి జూలై 2 (విజన్ ఆంధ్ర): పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు.బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



మధిర, జూలై 2 ( విజన్ ఆంధ్ర ): ఈరోజు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో మధిర ASI లచ్చు గారి ఆధ్వర్యంలో,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బి. అంజన బాబు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ASI లచ్చు గారు విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాలో జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార గోప్యత, ఫిషింగ్, మాల్వేర్ దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కాక సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వంటి వాటిపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లిడైరెక్టర్ CH. చందు, B. శ్రీనివాస రావు మరియు పోలీస్ బృందం, విద్యార్థినీ విద్యార్థులు హాజరై, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ, సైబర్ భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. సదస్సు అనంతరం, అంజన బాబు మాట్లాడుతూ ఈ ఇలాంటి సదస్సు వలన విద్యార్థుల అవగాహన కల్పించిన పోలీసు శాఖ వారికి అభినందనలు తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి!

**డబుల్ బెడ్ రూములు కట్టిస్తాము అన్న అధికారుల పై ఆగ్రహించిన ప్రజలు**

**పేద ప్రజల జోలికి వస్తే ఖబర్దార్**

**యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్**




శేరిలింగంపల్లి. జూలై 2 (విజన్ ఆంధ్ర): చందానగర్ జి హెచ్ ఎం సి , రెవెన్యూ, హౌసింగ్ బోర్డ్ అధికారులు,మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తాండ ఓంకార్ నగర్, ఎం. ఏ నగర్ తదితర పేదలు నివసిస్తున్న కాలనీలలో పర్యటించి మీ స్థలాలను ఖాళీ చేసి మాకు అప్పచెప్పండి ప్రభుత్వం మీకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలోడబుల్ బెడ్ రూములు కట్టించి ఇస్తాము.అని మాయ మాటలు చెప్పి పేద ప్రజలు నివసిస్తున్న స్థలాలను స్వాధీన పరచుకుని పెద్దలకు అప్పచెప్పటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఆయా బస్తీల లోని ప్రజలు ఆగ్రహించి, వ్యతిరేకించి అధికారులను నిలదీసి తిరగబడి వెల్లగొట్టారు సంవత్సరాల తరబడి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని పేదలు నివసిస్తున్న కాలనీలలో కనీస అవసరాలు, మౌలిక సదుపాయాలు కల్పించలేని ఈ అధికారులు,నిజంగా పేదలకు సహాయం చేయాలి అని భావిస్తే ఈ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 500000/- ఐదు లక్షల రూపాయలు రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టేస్తాం అన్న హామీని అమలు చేయాలని అందులో భాగంగా కాలనీలలో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఐదు లక్షల చొప్పున ఇచ్చి ఇంటి నంబర్లు పట్టాలు ఇవ్వాలని, భవిష్యత్తులో పేద ప్రజల ఇండ్ల జోలికొస్తే పేద ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నకిరేకల్ జులై 02 ( విజన్ ఆంధ్ర): చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామం వద్ద హైదరాబాద్ విజయవాడ రహదారిపై జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం సుమారు 7:00 గంటలకు అస్సాం రాష్ట్రానికి చెందిన హిండిస్ కంపెనీలో సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ గా పనిచేసే జింటు దత్త తండ్రి రుపేశ్వర్ దత్త, వయస్సు (31) సంవత్సరములు అను అతడు రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతుండగా వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి రోడ్డు పక్కన గల మద్రాస్ ఫిల్టర్ కాఫీ ఎదురుగా వచ్చే సరికి, నార్కట్ పల్లి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న TG-07AA-7988 కారు డ్రైవరు తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు వెంట నడుచుకుని వెళ్తున్న మృతున్ని ఢీకొట్టగా మృతుని తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని సోదరుడు దత్తు జింటూ తండ్రి పరమేశ్వరర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని ఎస్ ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

## రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చెప్పాడుతాం :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జులై 02(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు.బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40%, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని , మొదటి దశలో 5190 కోట్లతో, రెండవ దశలో 7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా 15 వేల కోట్ల రూపాయలతో, మొత్తం 29 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈల నియామకానికి టీజీఎస్పీఎస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 12000 కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు .ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ శాఖ ల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య , ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమతో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వరరావు ఈ ఈ లు,డి ఈ లు,అసిస్టెంట్ ఇంజనీర్లు , ఉన్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్



నకిరేకల్ జులై 02( విజన్ ఆంధ్ర): వంద రోజుల ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ లో జరుగుచున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ డి శ్రీను పర్యవేక్షించారు. మున్సిపల్ కేంద్రంలో నాలుగు, ఏడో వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున మురుగు కాలువల వెంట ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. నీటి నీలువలు ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్, పైరిత్రిను స్ప్రే చేయవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ జవాన్ నరసింహ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా అజ్మత్ ఖాన్ కు ఘన సన్మానం



నిజామాబాద్ జులై 02:( విజన్ ఆంధ్ర ): ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ క్రీడా జర్నలిస్టు అజ్మత్ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “అజ్మత్ ఖాన్ క్రీడలపై చూపిన అభిరుచి, అంకితభావం అత్యంత ప్రశంసనీయమైనది. ఆయన జర్నలిజం ద్వారా ఎంతో మంది క్రీడాకారులకు గుర్తింపు లభించింది. ఇలాంటి వ్యక్తుల సేవలకు మరింత గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ పవన్ కుమార్, పేట అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, టీజీ పేట గోపిరెడ్డి రాజేందర్, సాయిలు, ప్రశాంత్, ఫరూక్, వినోద్ నాయక్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు

# నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తా

## జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

నల్గొండ జులై 02(విజన్ ఆంధ్ర) నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని



కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. అధికారులు ఆయా పథకాలకు లబ్ధిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ –మల్లేపల్లి – దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కిందకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ,ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని , విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేలకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రాచకాలవల గుర్రపుడెక్కలతో నిండిపోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్ట్ ల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు .నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, డొంకతండ, బోయ గూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు .రాచకాలువకు ఇన్చార్జి ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని, రుద్రమదేవి చెరువు 800 మీటర్లు తీస్తే చెరువు నిండుతుందని అందువల్ల వీటిపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరిన మేరకు మంత్రి వెంటనే ఈ విషయంపై చర్య తీసుకుంటామని తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పెండ్లిపాకల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, ఐటిపాముల భూసేకరణ పూర్తి చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు పరిధిలోని శివన్న గూడెం ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రెండో విడత ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ,ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్న వారికి సడలింపు ఇవ్వాలని ,సంస్థాన్ నారాయణపూర్ లో ఇసుక కొరత ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు .సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల ,విద్య, వ్యవసాయం, వైద్యం ,ఆరోగ్యం, భూభారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# మొరంగపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## - హౌజింగ్ ఏఈ సిరాజుద్దిన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 02 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని హౌజింగ్ ఏఈ సిరాజుద్దీన్ అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేస్తే బిల్లులు సక్రమంగా లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్లో జమ అవుతాయని స్పష్టం చేశారు. బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలో గల మొరంగపల్లి గ్రామంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తలారి రాణి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎన్కతాల వెంకటయ్య, మర్దన్ పల్లి మాణయ్య యాదవ్, బెల్లన్నగారి సుజాత, నక్క నరసింహులు, సోమారపు లక్ష్మి ఆధ్వర్యంలో ఉప్పరి లక్ష్మమ్మ భర్త శంకరయ్య ఇంటి నిర్మాణానికి ముగ్గు వేశారు. ఈ సందర్భంగా వారు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 400 చదరపు అడుగుల కంటే తక్కువ 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలములో ఇంటి నిర్మాణం చేయరాదని వారు లబ్ధిదారులకు సూచించారు సూచించారు. మొరంగపల్లి గ్రామానికి మొత్తం 22 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. 2025 జూలై 02 బుధవారం సుమారు పదిమంది లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు ముగ్గు వేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వారి బ్యాంకు అకౌంట్లో జమ అవుతాయని స్పష్టం చేశారు. బేస్మిట్ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయితే ఒక లక్ష రూపాయలు స్లాబ్ నిర్మాణం పూర్తి అయితే రెండు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం పూర్తయితే మిగిలిన ఒక లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారునికి సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ఉల్లంఘించిన లబ్ధిదారులకు బిల్లులు లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లో జమ కావని నిర్మోహమాటంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అధికారులు సూచించిన కొలతలలో ఇల్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామ నాయకులు నరసింహారెడ్డి విజేందర్ రెడ్డి నర్సింలు ప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## - వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి

## - ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్, ఎంపిఓ దుర్గని దయానంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై రెండు ( విజన్ ఆంధ్ర ) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు గ్రౌండ్ వర్క్ వేగంగా జరుగుతుందని ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుసరించి ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలో గల కామారెడ్డిగూడ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గ్రేసీ శిల్ప, ఎంపిఓ దుర్గని దయానంద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్టిఏ ఎర్రవల్లి జాఫర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సామల కరుణాకర్ రెడ్డి, చించెట్టి బాలకృష్ణ, గౌండ్ల ప్రవీణ్ గౌడ్, నల్ల చంద్రకళ సామల సునీత ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి రజియా బేగం భర్త మౌలానా ఇంటి నిర్మాణానికి ముగ్గు వేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం మార్గనిర్దేశాలకు అనుగుణంగా ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. 400 చదరపు అడుగుల కంటే తక్కువ 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలములో ఇంటి నిర్మాణం చేపట్ట రాదని కచ్చితంగా సూచించారు. ఇంటి నిర్మాణం చేపట్టిన లబ్ధిదారునికి నాలుగు విడతలలో బిల్లులు లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారునికి సబ్సిడీ రూపంలో అందజేస్తుందని స్పష్టం చేశారు బేస్మిట్ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష



రూపాయలు లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు స్లాబ్ నిర్మాణం పూర్తి అయితే రెండు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయితే మిగిలిన ఒక లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ లో విడతల వారీగా జమ అవుతాయని ఎంపిడిఓ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నియమాలను ఏ లబ్ధిదారుడైన ఉల్లంఘించిన వారికి బిల్లులు వారి అకౌంట్లో జమ కావని స్పష్టంగా చెప్పారు. ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను అనుసరిస్తూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని ఎంపిడిఓ హితోపలికారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడె నాయకులు రిక్కల వెంకట్ రెడ్డి గౌండ్ల దర్శన్ గౌడ్ నల్లబక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేటు ఆర్టీసి డ్రైవర్ల జీతాలను పెంచాలని ప్రవేటు ఆర్టీసి బస్ లను నిలిపివేసిన

# కొల్లాపూర్ ఆర్టీసి ప్రవేట్ డ్రైవర్లు

### జీతాలను పెంచేవరకు బస్‌లను తొలము

కొల్లాపూర్ జులై 2 (విజన్ ఆంధ్ర): మార్కెట్లో అడ్డపైన పనికి వెళ్లే కూలీలకు రోజుకు కనీసం 800 నుండి 1000 రూపాయలను వాళ్లు సంపాదించుకుంటున్నారు, అయితే ఆర్టీసీ బస్సుల ద్వారా నిత్యం సమాజంలో ఉన్న ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర వేస్తున్న, ఆర్టీసీ, డ్రైవర్లకు వేతనాలు పెంచడం లేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తూ, కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో ప్రైవేట్ ఆర్టీసీ బస్సులు నడుపుతున్న ప్రవేట్ డ్రైవర్లు బుధవారం కొల్లాపూర్ డిపో ముందు ప్రైవేట్ బస్సులను నిలిపివేసి జీతాలను పెంచాలని రోడ్డుపై కూర్చొని నిరసన కార్యక్రమాలను చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కొల్లాపూర్ ఆర్టీసీ ప్రవేట్ బస్సులను మేము నడిపిస్తున్నామని. ప్రవేట్ బస్సుల ఓనర్లు ఇచ్చే వేతనాలతో బస్సులను నడుపుతూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడుపుతున్నామని, మా జీతాలను పెంచుతారన్న ఆశతో డ్యూటీలు చేస్తున్నా మని కొల్లాపూర్ ఆర్టీసీ ప్రవేట్ డ్రైవర్ అన్నారు. గత కొన్ని రోజులు అవుతున్న మా జీతాలను ఓనర్లు పెంచకపోవడంతో బుధవారం మేము అందరం కలిసి కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ముందు రోడ్డుపై ప్రవేట్ బస్సులను నిలిపివేసి నిరసన కార్యక్రమం చేశామని వాళ్ళ అన్నారు. అలాగే మా ప్రవేట్ బస్సుల ఓనర్లు మా జీతాలను పెంచమంటే రేపు పెంచుతాం ,ఎల్లుండి పెంచుతాం ,వచ్చే నెలలో పెంచుతామని కాలయాపన చేస్తూ మాతో వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక జీతాలు పెంచే వరకు ప్రైవేట్ బస్సులను నడపవద్దని మేమందరం నిర్ణయించుకొని బుధవారం డిపో ముందు ప్రైవేట్ బస్సులను నిలిపివేసి రోడ్డుపై బైఠాయించి జీతాలను పెంచాలని నినాదాలు



చేశామని వాళ్ళన్నారు. ఇప్పటికైనా మించిపోయింది ఏం లేదు అని, తక్షణమే ప్రవేట్ ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్న డ్రైవర్లకు జీతాలను పెంచాలని వాళ్లు ఓనర్లను, డిపో మేనేజర్ ను కోరారు. జీతాలు పెంచే వరకు బస్సులను నడపమని కరాకండిగా చెప్పేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ

కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో ఉన్న ప్రైవేటు బస్సుల ఓనర్లతో డ్రైవర్ల జీతాలు పెంచే విషయంపై మాట్లాడానని, బుధవారం నిలిపివేసిన ప్రైవేటు బస్సుల స్థానంలో, బస్సుల కోసం ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఇతర డిపోల బస్సులను నడిపించామని,ఇలా రోజు వేరే డిపోల బస్సులను నడిపించాలంటే మాకు ఇబ్బందులు ఎదురవుతాయని, తక్షణమే ఓనర్లు స్పందించి ప్రవేట్ ఆర్టీసీ డ్రైవర్లకు ఎంతోకొంత జీతాన్ని పెంచే విధంగా చూడాలని ఆయన ఓనర్లకు చెప్పారు.

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం: పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక

న్యూఢిల్లీ,జులై 2 : బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షులను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మూతకు గురైన సాతాపూర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం

**పలుమార్లు మూతపడుతున్న సాతాపూర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం పై అధికారులు చర్యలు తీసుకోలేరా?**

**సాతాపూర్ పోస్ట్ ఆఫీస్ ను తెప్పించండి, పెన్షన్లను తీసుకుంటాం అంటున్న వికలాంగులు,వితంతు వులు, వృద్ధులు**

**పోస్ట్ ఆఫీసర్ రాక కోసం ఎదురు చూస్తున్న సాతాపూర్ గ్రామ ప్రజలు**

కొల్లాపూర్ జూలై 2 (విజన్ ఆంధ్ర): గ్రామాలలో ఉన్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయాలు గ్రామల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి అయితే పెద్దకొత్తపల్లి మండలం సాతాపురం గ్రామంలో ఉన్న పోస్ట్ కార్యాలయం పలుమార్లు మూతకు గురవుతుందని గ్రామ పెన్షన్ వికలాంగులు, వృద్ధులు, వితంతువులుఆవేదన వ్యక్తం చేశారు . గతంలో ఈ పోస్ట్ ఆఫీస్ అధికారిపై చర్యలు తీసుకోండని పై అధికారులకు తెలిపిన అధికారులు చర్యలను తీసుకోలేకపోతున్నారు అని గ్రామస్తులు అన్నారు. బుధవారం గ్రామంలో ఉన్న వికలాంగులు ,వితంతువులు, వృద్ధులు రెండు నెలల పెన్షన్ డబ్బులను తీసుకోవడానికి పోస్ట్ కార్యాలయం వద్దకు వెళ్లారు. ఉదయం 11 గంటలవుతున్న కార్యాలయం తాళం వేసుకొని ఉండడంతో ప్రజలు పోస్ట్ ఆఫీసర్ అమ్మ రాక కోసం పడిగాపులు కాసి ఎదురు చూశారు. ఇలా ఆ గ్రామ ప్రజలు వారి పెన్షన్ కార్డులను ,ఉపాధి హామీ కార్డులను తీసుకెళ్లి వరుస క్రమంలో పోస్ట్ ఆఫీసర్ కార్యాలయం ముందు డబ్బులు తీసుకోవడానికి లైన్లో పెడతారు. అలా రెండు రోజుల నుండి రోజు ఉదయం పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్దకు వెళ్లి పెన్షన్ కార్డులను ,ఉపాధి హామీ జాబ్ కార్డులను లైన్లో పెట్టి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం తెరవకపోవడంతో తిరిగి సాయంకాలం వారి ఇండ్లకు వెళ్తున్నారు. అదే మాదిరి బుధవారం పోస్ట్ కార్యాలయం మూతకు గురి కావడంతో పోస్టు ఆఫీసర్ రాక కోసం కార్యాలయం ముందు కూర్చుని ఎదురు చూశారు. వరుసగా రెండు, మూడు నెలల పెన్షన్ డబ్బులు ఖాతాలలో నుండి



తీసుకోకపోతే డబ్బుల పెన్షన్ కట్ చేస్తారేమో అని వాళ్ళు ఆందోళన చెందుతున్నారు. సమయపాలన పాటించని సాతాపూర్ గ్రామ పోస్ట్ ఆఫీస్ సర్ పై పోస్ట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని, సాతాపూర్ గ్రామ వృద్ధులు వితంతువులు వికలాంగులు కోరారు. కార్యాలయం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వాళ్లు అధికారులను కోరారు. అలాగే పెన్షన్ , గ్రామీణ ఉపాధి హామీ పనికి సంబంధించిన డబ్బులు గానీ సకాలంలో ఇవ్వదు అని ఏమైనా డబ్బులు తీసుకోవడానికి వెళితే చిల్లర పైసలు కూడా పూర్తిగా ఇవ్వకుండా చిల్లర పైసలు తన దగ్గరే ఉంచుకొని మరుసటి నెలలో ఇస్తా, రేపు ఇస్తాను, ఒక వారం తర్వాత ఇస్తా అని చెబుతూ గ్రామస్థులను చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వాళ్లు అన్నారు.అలాగే గ్రామానికి సంబంధించిన ఏమైనా లెటర్లు వచ్చినా కూడా వారికి సకాలంలో అందించడం లేదని, గతంలో కూడా ఇలాంటి సంఘటన లు పలుమార్లు జరిగినప్పుడు కూడా పోస్ట్ ఆఫీస్ సంబంధించిన పై ఆఫీసర్లకు కూడా ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాము అయినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. బుధవారం పెద్దకొత్తపల్లి మండలంలోని పోస్టాఫీసుకు సంబంధిత పై ఆఫీసర్ గార్కి కూడా సాతాపూర్ పోస్టు మాన్ పై ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కాంప్లేట్ చేశామని గ్రామస్తులన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సారాయి శేఖర్, సాకలి మడేలు, సారాయి మల్లేష్, గువ్వల పెంటయ్య, కోళ్ళ చిన్న రాముడు, అర్జున్ యాదవ్ ,బోయ కురుమయ్య లు పాల్గొన్నారు.

సాతాపూర్ గ్రామ పోస్ట్ ఆఫీసర్ వివరణ

చరవాణి ద్వారా సాతాపూర్ గ్రామ పోస్ట్ ఆఫీసర్ను వివరణ కోరగా ఫోనుకు స్పందించలేదు.

# పేద విద్యార్థులకు వరం.. మహా గురుకులం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎస్పీ అశోక్ కుమార్ లతోకలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ (బాలుర) మహా గురుకుల విద్యాలయంలో తరగతుల ప్రారంభోత్సవం**



కడప,జులై 2 :( విజన్ ఆంధ్ర) నాణ్యమైన విద్య, అధునాతన వసతులతో రూపుదిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ (బాలుర) మహా గురుకులం విద్యాలయం.పేద విద్యార్థుల పాలిట వరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. బుధవారం బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో ఆకాడమిక్ భవనాల్లో తరగతులు, వసతి గృహ భవనాల జిల్లా కలెక్టర్ డి.. శ్రీధర్ చెరుకూరి, మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ లతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వచ్చిందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 640 మంది విద్యార్థులతో అడ్మిషన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈరోజు భారత దేశం ఆర్థిక అభివృద్ధిలో 4వ స్థానంలో నిలుచుందంటే.. అందుకు కారణం మన విద్య వ్యవస్థపై మన ప్రభుత్వాలు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లనే అన్నారు. మన పూర్వీక మహా ఋషులు అవలంభించిన ఒక విలువలతో కూడిన విద్య వ్యవస్థ మన దేశంలో ఇప్పటికీ కొనసాగుతోందని.. అలాంటి విద్యా వ్యవస్థే.. ఈ గురుకుల విద్యాలయ వ్యవస్థ అన్నారు. సమాజంలో పిల్లలకు అద్భుతమైన విద్యను అందించడమే.ఒక గొప్ప నాయకుడి నిజమైన బాధ్యత అన్నారు.ఎక్కువగా రాజాకీయ నాయకులు తమ ఊర్లలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకే. మొగ్గు చూపుతారన్నారు. అయితే మైదుకురు ఎమ్మెల్యే మాత్రం మౌలిక వసతులకంటే ముందు విద్యాలయాన్ని నెలకొల్పితే.. ఎంతో మంది విద్యావంతులు, వారి ద్వారా ఎంతో మంది ప్రయోజకులు ఎత్పన్నం అవుతారన్న ఆలోచనతో.. మహా గురుకులం అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. ఆయనతో పాటు ఆర్డీవో, అధికారుల కృషీ ఫలితమే.. ఈ మహా గూరుకులం పరిపూర్ణతకు నిదర్శనం అని ప్రశంసించారు.అందరి సమిష్టి కృషితోనే మహా గురుకులం లాంటి ఆదర్శనీయ భవనాలు మన ముందు గొప్ప విద్యాలయాలుగా ఎదుగుతాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఈ మహా గురుకులం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను అందిస్తోందని, అలాగే 2027 విద్య సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన ఫలితాలను అందివ్వాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఈ మహా గురుకులం జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో రెపరిప లాడించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. 2016 లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి.. రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిందన్నారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో రెండు వారాల్లోనే పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను సమకూర్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా.. తాజాగా రూ.1.23 కోట్ల వ్యయంతో రోడ్లు, ప్లే గ్రౌండ్, సుందరీకరణ పనులను పూర్తి చేయడంనారిగిందన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యేలోపు అన్ని రకాల సిద్దం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.మైదుకురు నియోజకవర్గ అభివృద్ధి కోసం. జిల్లా కలెక్టర్ వారు ఎంతో సహాయ సహకారాలు అందించారని.. అందుకు ప్రజల తరపున, తన.తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామనన్నారు. మైదుకూరు,నియోజకవర్గంలోని 5 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంలో, అలగానూరు రిజర్వాయర్ కోసం రూ.36 కోట్లను మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంలో, బి.మఠం దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 6 కోట్ల విడుదలకు హామీ ఇవ్వడంతో, మహా గురుకులం పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేయడంలో, అలాగే బీ.మఠంలో కబ్జాకు గురైన 10 ఎకరాల స్మశాన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో.. ప్రత్యేక శ్రద్ధ వహించిన ఘనత జిల్లా కలెక్టర్ గారికే దక్కుతుందన్నారు. ఈ విద్యాలయాన్ని కాపాడుకునే బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. అలాగే.. నియోజకవర్గానికే కాకుండా జిల్లాకే తలమానికంగా రూపు దిద్దుకోనున్నజవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్మించేందుకు పలుగురాళ్ల పల్లె రెవెన్యూ భూమిలో 30 ఎకరాల భూమిని కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అన్నింటికీ మూలం ఒక్క విద్యనే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఒక్క పాఠశాల ఎంతో మంది ప్రయోజకులను తీర్చిదిద్దుతుందన్నారు. నేటి విద్యార్థి భవిష్యత్తులో ఒక ఉన్నత అధికారిగానో, ఒక రాజకీయవేత్తగానో, ఒక శాస్త్రవేతగానో ప్రజలకు సేవ చేయవచ్చన్నారు. విద్యాలయాలు దేశ అభివృద్ధికి మూలాల అనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకుని.భవిష్య త్వరలో కూడా విలువలతో కూడిన విద్యను అందించే పాఠశాలలను నెలకొల్పాలని, ఉన్న పాఠశాలలను కాపాడాలని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో చదివిన మేము.. మీ ముందు అధికార హొదాలో ఉన్నామనంటే.క్రమశిక్షణ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ఉన్నత ఆశయంతో చదవడం వల్లనే సాధ్యం అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యంతో చదవాలన్నారు.గురుకుల విద్యాలయాల జిల్లా కో.ఆర్డినెటర్ ఉషశ్రీ మాట్లాడుతూ.. ఒక గ్రామానికి బడి, గుడి ఉంటే ఆ గ్రామం ఆధ్యాత్మికంగా, వివేకవంతంగా అభివృద్ధి చెందడంతో పాటు.. ఆ ప్రాంత విద్యార్థులు, మంచి విలువలతో కూడిన విద్యతో పాటు.. అక్కడి ప్రజలకు సంస్కృతీ సంప్రదాయాలు అలవాడుతాయన్నారు. ఒక దేశం అభివృద్ధి కోరేవారు ఎవరైనా.. ప్రతి గ్రామంలో ఒక బడిని స్థాపించేందుకు ముందుకురావాలన్నారు. సమావేశానికి ముందు. నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలురు) లో రూ.1.23 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులు - సిసి రోడ్లు, విద్యుదీకరణ, ఆటస్థలం మరియు మొక్కల పచ్చదనం పనులకు సంబంధించి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం.. తరగతి గదులు, హాస్టల్ గదుల వసతులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటిన అనంతరం క్రీడా మైదానం, రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీలు.హాస్టల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసిఏ. నిత్యానందరాజులు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, తహసిల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపిడిఓ వీర కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు, ఎంపిపి వీర నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి నీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



బాన్సువాడ జులై రెండు (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి ని బుధవారం సన్మానించిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి గా నియమించిన తర్వాత మొట్ట మొదటి సారిగా బాన్సువాడ నియోజకవర్గ నికి విచ్చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ కి బాన్సువాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆఫీస్ లో ( ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం) బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్ టౌన్ అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో కామారెడ్డి బ్లాక్ అధ్యక్షులు గూడెం శ్రీను, మాజీ జడ్పీటీసీ కొత్త కొండ భాస్కర్, మాజీ ఏ ఎం సి చైర్మన్ పాత బాలకృష్ణ, మత్స్యకార అధ్యక్షులు సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు భానుగౌడ్, యూత్ నాయకులు యూనుస్, వెంకట్ రెడ్డి, బాడీ శ్రీను, రమేష్, రవీందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఈశ్వర్, రవికిరణ్, సోహెయల్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం మహాదానం - నంగునూరి సత్యనారాయణ



గజ్వేల్, 02 జూలై (విజన్ ఆంధ్ర) : నేత్ర దానం మహాదానం అని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకులు పాత రాజు మాతృమూర్తి పాత రాజేశ్వరి అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోక్ నేత్ర ట్రస్ట్, గజ్వేల్ కంటి హాస్పిటల్ సహకారంతో కీర్తిశేషులు పాత రాజేశ్వరి నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహాదానమని, మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం, అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజ ఆహ్వానము. స్పెషల్ ఆఫీసర్ మండల ప్రజా పరిషత్


నిర్మల్ జూలై 2 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము తెలంగాణ నిర్మల్ మండలంలో 15 వ విడత సామాజిక తనఖీ యొక్క ప్రజా వేదిక తేది: 08/07/2025 మంగళవారము ఉదయం 12.30 గం.లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణము నిర్మల్ సందు నిర్వహించబడును కావున నాయకులు ప్రజలు సామాజిక తనిఖీలు పాల్గొనాలని అధికారులు కోరుతున్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నిర్మల్ మండలంలో తేది: 01/04/2024 నుండి 31/03/2025 వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి 15 వ విడత తనిఖి తుది నివేదికలు సమర్పించుటకు ప్రజా వేదిక తేది: 08/07/2025 మంగళవారము రోజున ఉదయం 12.30గం.లకు ప్రజావేదికను జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరము నిర్మల్ యందు నిర్వహించుటకు నిర్ణయించనైనది. కావున ఈ కార్యక్రమమునకు తమరు సకాలములో హాజరై ప్రజా వేదికను విజయవంతము చేయగలరని కోరనైనది.

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

### కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జులై 2 : రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷-టర్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలు-దీపక్ జాన్







ఉప్పల్/మల్కాజ్ గిరి, జులై 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి): క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని, అందుకుగాను కార్పోరేషన్ ద్వారా అనేక రకాలైన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందనీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ అన్నారు. ఈ మేరకు బుధవారం తార్నాక నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్. సి..సి) 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్సిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి బిషప్ బక్క ఏలియా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో దీపక్ జాన్, రాజా హేబేల్, సిఆర్ఆర్వ ప్రసిడెంట్ రిటైర్డు ఐపిఎస్ బాబురావు ఎన్సిసి జాతీయ అధ్యక్షులు శ్యామ్ పాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రాస్ రూట్ వరకు తీసుకెళ్లాలనీ క్రైస్తవ సంఘాల నాయకులను కోరారు. దీంతో పాటుగ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలనీ సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా క్రైస్తవుల రక్షణ కోసం ఎన్సిసి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎన్. సి..సి జాతీయ అధ్యక్షులు రెవరెండ్ డా. శ్యామ్పాల్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి దేశ వ్యాప్తంగా క్రైస్తవులకు అండగా ఉంటు వారు చేస్తున్న సేవలను వివరించారు. ఎన్సిసి విజ్ఞప్తితో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి సంవత్సరాల నుంచి దేశ వ్యాప్తంగా క్రైస్తవులకు అండగా ఉంటు వారు చేస్తున్న సేవలను వివరించారు. ఎన్సిసి విజ్ఞప్తితో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్రెడ్డి హయాంలో నుంచే క్రిస్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు రక్షణ ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాం శిలాఫలకాలకే పరిమితమైన క్రిస్టియన్ భవనం నిర్మాణాన్ని పూర్తి చేయాలనీ, క్రిస్టియన్ పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరారు. అనంతరం ఎన్సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్క ఏలియాకు ఎనిస్సి రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్, రక్షిత, ప్రియ, ప్రీతి, బ్లూలా, తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఎన్. సి.సి. ప్రతినిధులు పాల్గొన్నారు.

## 4న నగరానికి ఖర్గె రాక సందర్భంగా.. కార్పొరేటర్లు, డివిజన్ కోఆర్డినేటర్లు ,డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం

### హాజరైన పరమేశ్వర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు





ఉప్పల్/మల్కాజ్ గిరి. జులై 2(విజన్ ఆంధ్ర ప్రతినిధి): జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె ఈనెల 4న నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు,కో ఆర్డినేటర్లు గజ్జల కాంతం గారు,శశికళ యాదవ్ గారు,మిథున్ రెడ్డి హాజరై మాట్లాడారు. వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నట్టుగా తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారన్నారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నట్టుగా చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్,చర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి గారు,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి , ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్,శ్రీకాంత్ గౌడ్,కోలేపాక అంజన్న,కాప్రా సాయి గౌడ్,కాశెట్టి ప్రసాద్,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,నాగ శేషు,ఉప్పల్ యూత్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, మరియు కోఆర్డినేటర్లు సీత రామ్ రెడ్డి ,రాజేందర్ ,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి,అంజి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్,ప్రకాష్ రెడ్డి,రఘుపతి రెడ్డి ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్‌లో వర్షాలతో మేఘావృతం

### విమానాలకు ప్రతికూల వాతావరణం

హైదరాబాద్,జులై2 : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో నిన్న సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురుస్తోన్న సంగతి తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రి ప్రతికూల వాతావరణం ఏర్పడడం కారణంగా.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాల ల్యాం డింగ్‌కు అధికారులు అనుమతివ్వలేదు. దీంతో కొన్ని విమానాలు బెంగళూరు, విజయవాడ వైపు మళ్లించారు. లక్నో, కోల్‌కతా, ముంబై, జైపూర్ నుంచి వచ్చే విమానాలను బెంగళూరు ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చే లట్‌ను విజయవాడకు మళ్లించారు. ఇక బుధవారం ఉదయం నాటికి వాతావరణం అనుకూలంగా ఉండడంతో.. అన్ని విమానాలు యథావిధిగా కొనసాగుతున్నాయని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి

శ్రీశైలం,జులై2 : శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష

ఢాకా,జులై 2 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ చైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్టుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢిల్లీ చేరుకున్నారు.

## ఎంబీసీ నిరుద్యోగ యువతలకు నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ....

నిర్మల్ జూన్ 2 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ (TGMBCDC) హైదరాబాద్ అధ్వర్యంలో ఎంబిసి నిరుద్యోగ యువతి యువతులకి వివిధ నైపుణ్యాలను (Soft Skills training, Personality Development, Resume Building. Communication Foundation, Mock Interviews, self-Confidence Building & Mental Wellbeing Training) హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ (04) రోజులు ఇవ్వబడుతుంది. శిక్షణ సమయంలో అభ్యర్తులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజన మరియు వసతి సదుపాయం కల్పించబడుతుంది. అర్హతలు: 1. వయస్సు: 21 నుండి 30 సంవత్సరాల వరకు 2. విద్యార్హత : ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. 3. ఆధార కార్డు 4. కుల దృవికరణ పత్రం (ఎంబి సి 36 కులాల వారు మాత్రమే) 5. ఆదాయ దృవికరణ పత్రం :( గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షల వరకు మరియు పట్టణ ప్రాంతంలో 2.00 లక్షల వరకు) అభ్యర్థులు తేది:28.06.2025 నుండి తేది:12.07.2025 వరకు (15 రోజులు) ఆన్లైన్ వెబ్ tgobmms. cyg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారాలకు సంబందిత ధ్రువపత్రాలను జతపరిచి నిర్మల్ జిల్లాలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, నిర్మల్' గారి కార్యాలయంలో (Dist BC Development Office, Nirmal) 30:14.07.2025 5:00 సమర్పించాలి. ఇట్టి శిక్షణను జిల్లాలోని / రాష్ట్రంలోని ఎంబిసి నిరుద్యోగ యువతి యువకులు మెరుగైన ఉపాధికి వాడుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదిన్చాగాలరని కోరడమైనది.

# దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ రాచకొండ పోలీసుల అదుపులోముగ్గురు..

## విలేకరుల సమావేశంలో కమిషనర్ జి సుధీర్ బాబు





ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర) జూలై 2: యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన కె.శివానంద, షేక్ హమ్ షరీఫ్ లను అరెస్టు చేశామని.ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ ముఠాహొదేవాలయాల్లో ఉన్న పంచంలోహ విగ్రహాలు చోరీలు చేస్తున్నారని, ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ ను చోరీ చేసి వీరు దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. నిందితులు మద్యం మత్తులో నేరాలు చేస్తున్నారని, శివానంద గతంలో కాజీపేట, మీర్పేట్,నాగోల్ పోలీస్ స్టేషన్లలో ఐదు కేసు ల్లో నిందితుడని, షరీఫ్ యాచారం,ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్మెట్, ఉప్పల్ పోలీస్ స్టేషన్లలో ఏడు కేసుల్లో నిందితుడని పేర్కొన్నారు.దేవాలయాలలోహొచోరీ చేసిన విగ్రహాలు ఉప్పల్ కు చెందిన క్రాంతి కుమార్ అనే వ్యక్తి కి అమ్ముతున్నారని, విగ్రహాలను కొనుగోలు చేసిన క్రాంతి కుమార్ ను కూడా అరెస్ట్ చేసినట్లు సుధీర్ బాబు తెలిపారు.వీరు నగర శివారు ప్రాంతాల్లో ఉన్న సీ సీ కెమెరాలు లేని దేవాలయాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. దేవాలయాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 61 కేజీల పంచలోహ విగ్రహాల విలువ 5 లక్షల36వేల సొత్తు ను స్వాధీనం చేసుకున్నట్టు రాచకొండ కమిషనర్ వెల్లడించారు.ఈ సమావేశం లో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కె వి రాజు, ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి,పోలీసు అధికారులు పాల్గొన్నారు..

# పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత

- ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
- జమాత్ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ నిజమి.






గోదావరిఖని జూలై-2( విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే నినాదంతో జమాత్ ఇస్లాం మీ హింద్, చిల్డ్రన్ ఇస్లామిక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని. జమాత్ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ నిజమి, సి ఐ ఓ ఆర్గనైజర్ ఫహీ మున్నీస తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ లో తమ భాగస్వాములమై దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సంస్థ ఏర్పాటు చేసి మట్టి చేతుల్లో..దేశ ప్రేమ హృదయాల్లో అనే నినాదం తో దేశవ్యాప్త ఉద్యమాన్ని జూన్ 25 నుంచి జూలై 25 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. భారతదేశాన్ని పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. మొక్కలు నాటినప్పుడు వాటి పరిరక్షణ కూడా ఎంతో అవసరమని అన్నారు. మొక్కలు వృక్షాలుగా మారి భూమి సంరక్షణకు మనిషి మనగడకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బావి తరాలకు మనం నాటే మొక్క ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మొక్కల వల్ల జరిగే ప్రయోజనాల గురించి అనేక అవగాహన కార్యక్రమాలతో పాటు పిల్లలకు క్విజ్ పోటీలాంటివి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం పిల్లల చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ చేతుల మీదుగా పిల్లలు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు.సి ఐ ఓ చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలోఈ కార్యక్రమంలో జమాఅతే ఇస్లామీ హింద్ గోదావరిఖని అధ్యక్షులు సయ్యద్ జావెద్ అక్మల్ హుసైని.మహిళా విభాగం అధ్యక్షురాలు సాబెరా నాజ్ ,జామియా మస్జిద్ అధ్యక్షులు ఘసియుద్దీన్ , ముహమ్మద్ ముస్తఫా,ఖాజమోయినుద్దిన్,గౌసొద్దిన్ ఫాజిల్, ఆయేషా సిద్దీఖ, రఫతున్నీసా,నుస్రత్,నసీమా హమీదాబ్బేగం తో పాటు చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ బాలబాలికలు పాల్గొన్నారు.

# మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ వేతనాలు విడుదల చేయాలి

## సిపిఐ జిల్లా నాలుగవ మహాసభలు విజయవంతం చేయాలి...



నిర్మల్ జులై 2 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఈరోజు సిపిఐ నాలుగో జిల్లా కరపత్రాలు సిపిఐ కార్యాలయం లోమరియు మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ విడుదల చేశారు ఈ కార్యక్రమానికి కామ్రేడ్స్ విలాస్ జిల్లా కార్యదర్శి హాజరైన మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతంచేయాలని తెలుగు ఇచ్చారు నిర్మల్ జిల్లాలో సిపిఐ ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ప్రజాస్వామ్య లౌకిక సోషలిస్టు పార్టీ అయినా కమ్యూనిస్టు పార్టీ ప్రజల అవసరాలను కచ్చితంగా తీరుస్తుంది అని అన్నారు మతవాద పార్టీలను దరికి రానీయద్దన్నారు భారత దేశంలో అనేక మతాలు కులాల ప్రజలు నివసిస్తున్నారని, వారి వారి ఆచారాలను గవ్ వురవించాలని అన్నారు. 06 వ తేదీన గాంధీ పార్క్ నుండి ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి పెన్షనర్ bhavan వరకు ఉంటుందని అన్నారు. కామ్రేడ్ కూనం నేని సాంబశివ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సిపిఐ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, కామ్రేడ్ కళావేనా శంకర్, సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ముఖ్య అతిధిలుగా హాజరుగునని అన్నారు. కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ దేశం లో మొదటి రాజకీయ పార్టీ అని అన్నారు. సిపిఐ మహా సభలను విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో కామ్రేడ్ రాథోడ్ పుండాలిక్, మల్లేష్, సమ్మయ్య, బాబులల్, జింక లక్ష్మి, పద్మ సునీతా తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించాలి - మనోహర్ యాదవ్



గజ్వేల్, 02 జూలై (విజన్ ఆంధ్ర): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఇటీవల నూతనంగా కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి దేవులపల్లి మనోహర్ యాదవ్ బాలకృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో రెండు మూడు గంటలు నీళ్లు వచ్చేవని, ఇప్పుడు అరగంట వస్తే ఎక్కువ అయిపోయిందని, నీళ్లు రోజు వచ్చేటట్టు చూడాలని, లేకపోతే మహిళలు ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున వెంటనే నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ బీజేపీ నాయకులు నాగు ముదిరాజ్, పంజాల రాజుగౌడ్, గజ్వేల్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాడ్గురి నరసింహా ముదిరాజ్, బీజేవైఎం నాయకులు రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో పవన్‌పై కేసు : మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్

విజయవాడ,జులై 2 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని పీవీఎన్ మాధవ్ తెలిపారు. తమిళనాడులోదుర్మార్గపు పాలన ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను కూడా మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు. అయోధ్యలాగా తిరుపతి తిరుమలను మద్యం, మాంస రహితంగా, అన్యమత ప్రచార రహితంగా చేయాలని అన్నారు. దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.

# కుప్పం పర్యటనకు విచ్చేసిన ఏ.పి.సియం చంద్రబాబు కి ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



కుప్పం, జులై 02 ( విజన్ ఆంధ్ర ): రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం. నారా చంద్రబాబు నాయుడు తో కలిసి పాల్గొన్నారు. నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆయన సారథ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని ఎంపీ దగ్గుమళ్ళ అన్నారు. కుప్పాన్నీ ప్రపంచ చిత్ర పటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వం...

ఓర్వలేకే.. వైకాపా.., కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోంది
అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టండి
మంచి చేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి
ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే...
ఇంటింటికి టిడిపి...
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



పలమనేరు (చిత్తూరు), జులై 02 ( విజన్ ఆంధ్ర ): మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేకనే.. వైకాపా.. చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోందని.., పనికట్టుకుని అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాలని వారు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు..., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని బుధవారం పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండలం, పడిగాల కుప్పం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోట మండలాధ్యక్షుడు రంగనాథన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి..ముఖ్య అతిథులుగా హాజరు కాగా..., టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్..,
చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., అతిథులుగా పాల్గొన్నారు.
ముందుగా వారంతా... పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధిగా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు.

అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్గా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. ఐతే...తమ మనుగడ కోసం వైసిపి..ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మా మంచి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు సహించరని.., భవిష్యత్తులో వైకాపాకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానికానికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు.. తాము సైతం ప్రజలతోపాటే ఉంటామని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటించారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల వర్తింపు

- నియోజకవర్గంలో 2938 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు
- రైతు భరోసా కింద రైతుల ఖాతాలో రూ 9 వేల కోట్లు జమ
- ఆరు నెలల్లో పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేపట్టాలి
- పార్టీ కార్యకర్తల శ్రమ, కష్టాన్ని గుర్తుంచుకుంటాం
- డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం, 02 జూలై 2025 (విజన్ ఆంధ్ర): పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్, తునికి ఖల్సా, మినాజిపేట, జబ్బాపూర్, శేరిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉండగా, ప్రజా పాలనలో పేదలు సంతోషంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను రైతులు, మహిళలు, యువత, పేదల చెంతకు చేర్చుతూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేదల ఆరోగ్యాన్నిపెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటికే రూ 900 కోట్లను మంజూరి చేయగా, ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ 500 బోనస్ జమ చేస్తున్నట్లు చెప్పారు. పేదల ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో లక్షా 86 వేల గృహాలకు 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుండగా, లక్ష 79 వేల గృహాలకు రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు విజయ మోహన్, ప్రభాకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి ప్రభు దాస్ గౌడ్, మాజీ ఎంపీపీ విద్యా కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సాయి గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, నేతలు గోపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రామచంద్రం, భూమయ్య, కుమార్, రవి, కొండల్ రెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు కాలేజీల బంద్..



చేవెళ్ల,జులై 02 (విజన్ ఆంధ్ర): పిడిఎస్యు 'ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 72 గంటల బంద్‌లో భాగంగా బుధవారం చేవెళ్లలో కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కార్యదర్శి రాజేష్‌లో మాట్లాడుతూ విద్యా రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని. రూ.8 వేల కోట్ల రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈనెల 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీల బందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాస్, బొజ్జి శ్రీకాంత్, అశోక్, లోకేష్, జస్వంత్, నందీశ్వర్, టింకుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దు రెడ్డి లక్ష్మారెడ్డి. పేదవిద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు అందజేశారు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర):జూన్ 02 మున్సిపాలిటీ పరిధిలోని దేశిఇటిక్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో తేది పాఠశాల హెచ్ ఎం మంజుల ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి, దూరెడ్డి లక్ష్మారెడ్డి తన తండ్రి కీ.శే. జంగిరెడ్డిగారి జ్ఞాపకార్థం 40 వేలకు పైగా నిధులు వెచ్చించి అందించిన బ్యాగులను, నోట్ పుస్తకాలను వారి సమక్షంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ కోట్ల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ దూరెడ్డి అచ్యుతారెడ్డి , కాంప్లెక్ హెచ్.ఎం.మంజుల, ఎస్. తిరుపతి రెడ్డి లచే విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ గతంలో వీరు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని తల్లిదండ్రులను కోరారు. నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. కౌన్సిలర్ అచ్యుతా రెడ్డి మాట్లాడుతూ శిథిలావస్థ లో ఉన్న తరగతి గదుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సహకారంతో కోటి రూపాయలు నిధులు వెచ్చించి శంకుస్థాపన చేయించామన్నారు. వీటిని నిర్మాణాలు త్వరలో చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయూ మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

### ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా

నిజామాబాద్ జూలై 02:( విజన్ ఆంధ్ర)ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేలా మాట్లాడిన అర్వపల్లి పురుషోత్తం గుప్తా తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఆర్యవైశ్య పట్టణ సంఘంనికి ఒక ఘనమైన చరిత్ర ఉందని,ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా, సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ఫ్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్ లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు.తమ ఫ్యానల్ సంఘ బాధ్యతలు స్వీకరిస్తే ప్రధానంగా పెట్టుకున్న లక్ష్యాలు అర్హులైన పేద వైశ్యులకు 10 లక్షల యాక్సిడెంట్ బీమా ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ, ప్రస్తుతం 50 మందికి ఇస్తున్న 500 రూపాయల పెన్షన్ను అర్హులైన పేద ఆర్యవైశ్యులందరికీ అందెల కృషి చేస్తాంప్రతి సంవత్సరము అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలలో నుండి 50 మంది విద్యార్థులను చదివించడం.పేద ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఎవరైనా స్వర్గస్తులైనప్పుడు అంత్యక్రియలను నిర్వహించుటకు ఆర్థిక సహాయాన్ని అందించడం.సొంత స్థలం కలిగి ఉన్నటువంటి అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఇంటి నిర్మాణ నిమిత్తం కొరకై ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తాం.ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుండి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా,రోటరీ క్లబ్ ఆఫ్




నిజామాబాద్ నందు పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారిపని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ఆర్యవైశ్య కుటుంబాలకు, సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ఫ్యానల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారుతన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త రెండు రోజుల క్రితం ప్రెస్ మీట్ నిర్వహించి ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిండని మండిపడ్డారుపురుషోత్తం గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పులమాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.రాజకీయ నాయకులు సంఘం ఎలక్షన్లలోకి ఎందుకు వస్తున్నారు? వారికి ఎందుకు గులగుల? వారికి ఫ్యూచర్ ఉండదు అనే అనవసరమైన ప్రసంగం చేయడం చుస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకొని మతి తప్పి గతి లేని మాటలు మాట్లాడుతున్నట్లు అర్థం ఐతుంది అన్నారు.పురుషోత్తం గుప్తా కి సూటిగా ప్రశ్నిస్తున్న అంటు రాష్ట్రవ్యాప్తంగా మన వైశ్య కమ్యూనిటీలో రాజకీయాలలో ఉన్నది ఇద్దరే ఇద్దరు డైనమిక్ లీడర్స్ ఒకరు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,మరొకరు బిగాల గణేష్ గుప్తా వీరిలో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో స్పష్టం చేయాలన్నారు.ఆర్యవైశ్య సమాజం ఇప్పుడిప్పుడే రాజకీయంగా చైతన్యం అవుతుంటే అది చూసి ఓర్వలేక యావత్ మన ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచే మాటలు మాట్లాడటం తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.తక్షణమే పురుషోత్తమ్ గుప్తా ఈ మాటలను వెనక్కి తీసుకోవడమే కాకుండా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారులేకపోతె రానున్న ఎలక్షన్ లో ఆర్యావైశ్య సోదరసోదరీమణులు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. గతంలో మీరు జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలలో భాగంగా జిల్లా స్థాయిలో ఒక కోటి రూపాయల విద్యానిధిని సమకూర్చలేని మీరు ఇప్పుడు పట్టణ స్థాయిలో రెండు కోట్ల రూపాయల అభయ నిధిని ఎలా సమకూరుస్తారు అని అందరూ చాలా అయోమయంలో ఉన్నారు దానికి ముందు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేసారు.కాబట్టి ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరూ వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని, మా ఫ్యానల్ కి ఒక అవకాశం ఇచ్చి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నుకున్నట్లయితే ఇలా మాటలలో కాకుండా చేతలలో తన వంతు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా ప్యానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలు సత్వరం పరిష్కారం చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్( విజన్ ఆంధ్ర) వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు,దివ్యాంగుల కు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్దులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.బుధవారం నిర్వహించిన ప్రజా వాణిలో వృద్దులు,దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.గత ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన అర్జీలు పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి లో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు.. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార,సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం,బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శివదూతీమాత” గాను శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 2(విజన్ ఆంధ్ర)కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాచంని వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి “ఉగ్రా మాత” నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని “శివదూతీమాత” గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ



ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు వర్షం కురుస్తున్నాకూడా భక్తులు దేవాలయమునకు అధిక సంఖ్యలో వచ్చారు. దేవాలయమును సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ శేషుభారతి తదితరులు పర్యవేక్షించారు.

## సామాజిక కార్యకర్త వెంకట్ గౌడ్ ను అభినందించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా జూలై 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా నూతనంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులుగా వెంకట్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి వారు మాట్లాడుతూ మా సొంత మండలం పక్క గ్రామమైన వెంకట్ గౌడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజలకు తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా పత్రిక రంగంలో కూడ తన సేవలను కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి

### నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, జులై 2 (విజన్ ఆంధ్ర) పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు.పేద, మధ్యతరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు.ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించక పోతే రానున్న కాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు %హీూ% జబ్బార్ , %ణ%.తిరుపతిరావు, %చీ%. నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్ , %వాఎ% నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు

## యాదవ సంఘం ఆధ్వర్యంలో పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ బహుకరణ



జన్నారం, జులై 02 (విజన్ అంధ్ర) : యాదవ సంఘం ఆధ్వర్యంలో పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ ను అందజేశారు. జన్నారం మండలంలోని కలమడు గు గ్రామంలో ఇటీవలే ప్రారంభమైన ప్రభుత్వ పల్లె దవాఖానకు బుధవారం రోజున కలమడుగు యా దవ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ దుర్గం గంగాదేవి కి సమక్షంలో ఫ్రిడ్జ్ ను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాదేవి మాట్లాడుతూ పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ అందచేసిన యాదవ్ సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అదేవిధంగా దాతలు ముందు కు వచ్చి దవాఖానకు సహాయ సహకారాలు అం దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు విశ్వాస,సులోచన, ఆశా వర్కర్లు సువర్ణ, శైలజ, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి



ఖమ్మం అర్ సి. జులై 2 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ వేస్తామని హాయిలన్నిటిని గుర్తించి తక్షణమే ఉద్యోగ భర్తీలు చేస్తామని ఎన్నికల నాడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా కొత్త నోటిఫికేషన్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ ప్రకటించకపోవడం ఏమిటని సిపిఐ ఎంఎల్ మాస్ లేని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు బుధవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ లక్షలాది నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని ఈ ప్రభుత్వం మాటలతోనే 16 నెలలు గడిచిపోయిందని తక్షణమే జాబు క్యాలెండర్ను రీ షెడ్యూలు చేసి ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు బీసీలకు విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు బిల్లు వల్లనే జాబ్ క్యాలెండర్స్ వేయలేదని ప్రభుత్వం మాట్లాడటం సోషనీయమని ఆయన అన్నారు.ప్రభుత్వానికి మనసుంటే మార్గం లేకపోలేదని తాస్సాహారం చేసే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను రైతు కూలీలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు సిగార్ ప్రమాదంపై పాలకులు కన్నీటి యాత్ర చేస్తున్నారని పారిశ్రామిక ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో అధికారులు పాలకులు విఫలమయ్యారని వారి వైఫల్యం తోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు గ్రామాలలో స్థానిక ప్రజాప్రతితులు లేనందున కనీసం బ్లీచింగ్ దోమల మందు పిచికారీ చేయడానికి నిధులు లేక గ్రామాలు చెత్తకుప్పల్లా మారుతున్నాయని వర్షాకాలంలో విష జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు మంగతాయి కే శ్రీను శోభ లక్ష్మణ్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు భరత్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కు నాయకులు కృషి చేయాలి

జన్నారం,జూలై0 2( విజన్ అంధ్ర) : స్థానిక సంస్థ ల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ నాయకులు, మంత్రులు, ఎంపీలు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ కృషి చేయా లని బీసీ మహిళా సంఘం నాయకురాలు కుమ్మరి కోదూరు లీలావతి డిమాండ్ చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ 30 రోజుల లోపల రిజర్వే షన్ల విషయం తేల్చుకోవాలని కోర్టు సూచించి ఇప్ప టికే పది రోజులు గడిచిన రాష్ట్రంలోని బీసీ సం ఘాల నాయకుల నుండి రాష్ట్ర ప్రభుత్వం పైన సీ ఎం రేవంత్ రెడ్డి పైన ఎలాంటి ఒత్తిడి తేలేకపోతు న్నారని ఆమె అన్నారు. ఢిల్లీకి వెళ్లి సమస్య పరి ష్కారానికి కృషి చేయడం లేదని బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయ కులు, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అందరూ కలసి సమిష్టిగా కృషి చే యాలని కోరారు. ఇప్పుడు గనుక 42 శాతం రిజ ర్వేషన్లు పొందకపోతే భవిష్యత్తులో బిసిలకు ఎలాంటి ప్రయోజనాలు వుండవని ఆమె అన్నారు.

# వార్డ్ ల విభజన చేయాలి అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందచేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 02,(విజన్ ఆంధ్ర):నారాయణపేట మున్సిపాలిటీ లో పెరుగున్న జనాభా కు అనుగుణంగా వార్డ్ ల విభజన చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు వినతిపత్రం అందచేశారు.నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి,ఐదు, ఏడు,ఎనిమిది వార్డ్ లు విస్తీర్ణంలో అన్నిటికంటే పెద్దగా ఉన్నాయని,ఈ వార్డ్ లు వేగంగా అభివృద్ధి చెంది జనాభా పెరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అదేవిధంగా గత మున్సిపల్ ఎన్నికల్లో నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులలో ఒక్కో వార్డులో సుమారుగా 100నుండి150 ఓటర్ల చొప్పున పక్క రాష్ట్రాలలో నివసించే వారు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి,ఏకంగా ప్రభుత్వం కార్యాలయాల అడ్రస్ లపై(ప్రస్తుతం ఉన్న డియస్పి,పోలీస్ స్టేషన్) ఓటర్లుగా నమోదు చేసుకున్నారని,వాటిని పరిశీలించి తొలగించాలని కోరారు.పారదర్శకంగా ఎన్నికల ఓటర్ లిస్టును రూపొందించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారని కోరారు.అదేవిధంగా టి.వి టవర్ దగ్గర కొత్తగా నిర్మాణం చేస్తున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణంను కొందరు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకొంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందచేసిన వారిలో పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, సీనియర్ నాయకులు గందే.చంద్రకాంత్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మయిన్లు బండి. వేణుగోపాల్,సరాఫ్ నాగరాజు,సుధాకర్,వకీల్ సంతోష్,పళ్ళ.అనిల్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

జన్నారం, జులై 02 (విజన్ అంధ్ర) : ఆశ్రమ పాఠ శాలను ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ తనిఖీ చేశారు.జ న్నారం మండలకేంద్రంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను బుధవారం రోజున ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ తనిఖీ చేశారు.ఈ పాఠశాలలో విద్యార్థులకు అందించే బోజన వివరా లను అడిగి తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్ర త తోపాటు నిత్యావసర సరుకులను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిం చా లని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు పోనకల్ పంచాయతీ కార్యదర్శి రాహుల్ వున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లకు ఏడునెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి




ఏఐటియు తెలంగాణ ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లకు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నందున డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ములుగు జిల్లా ఇంఛార్జి విద్యాశాఖాధికారి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ స్కావెంజర్లకు ఇచ్చేదే అరకొర వేతనాలు అవికూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటే వారు జీవించడం ఎలా అన్నారు, కనుక వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, అలాగే స్కావెంజర్ల వేతనాలు అమ్మ ఆధర్శ కమిటీల ద్వారా కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని, స్కావెంజర్ల నియామకాన్ని కంటి తుడుపు చర్యగా కాకుండా వారి అవసరం తప్పనిసరి ఉన్నందున నియామక పత్రాలు అందించి కనీస వేతనాలు చెల్లించాలని , వేతనాలు వారి వారి ఖాతాలలో జమ చేయాలని అన్నారు, ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి గాను సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన లో పాల్గొని జయప్రదంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు, ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల, సర్వీస్ వర్కర్స్,స్వీపర్లు, స్కావెంజర్స్ యూనియన్ నాయకులు,సామల రమ, మునెమ్మ ,మాలగాని కమలక్క,యం రాజమ్మ,ఇ రమాదేవి,కె పద్మ,కె కుమారి,ఈ రమాదేవి,నిర్మల,కమల, తదితరులు పాల్గొన్నారు.

## తొగుట మండలంలో ఇందిరమ్మ ఇళ్లను కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి జులై 3తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామం లో మొత్తం 33 ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన లబ్ధిదారులలో నీరటి దుర్గవ్వ మరియు నీరటి సుజాత ఇల్లు నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించి జిల్లా అదనపు కలెక్టర్ వారితో మాట్లాడారు. ముగ్గు పోసిన తర్వాత వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వంమార్గదర్శకాలు ప్రకారమే ఇంటి నిర్మాణం చేపట్టాలని వివిధ స్థాయిల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఫోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని హౌసింగ్ ఏఈ కి తెలిపారు. ఇంటి నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాలం లోపు పూర్తి చేస్తే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు ఫిట్టింగ్ ప్లాంటింగ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పైన ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు రాకుండా కావలసిన సామాగ్రిని అందుబాటులోఉంచుకోవాలని డాక్టర్లకు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా ఎదుర్కోవాలో ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులకు తెలిపారు.తొగుట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల



విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ యూనిఫామ్ పంపిణీ ప్రక్రియ, భోజనంలో నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని నాణ్యమైన వంట సామాగ్రిని మాత్రమే వాడాలని కాలం చెల్లిన వాటిని తీసివేయాలని రుచికరమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ విద్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.విద్యార్థులతో కలిసి కూర్చుని ప్రార్థన చేసి భోజనం చేశారు. వీరి వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి దామోదర్ రావు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సాయం

కారేపల్లి,జూలై 02(విజన్ ఆంధ్ర)మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ అధ్యక్షుడు అమీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో గురువారం వారి దశదిన కర్మలకు 50కేజీల బియ్యంను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వారి కుటుంబానికి వితరణ చేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న,కాంగ్రెస్ నాయకులు బొడ సెట్రం,సీపీఐ మండల సెక్యూరిటి బొల్లా రామస్వామి,మాజీ ఎంపీటీసీ ధనరాజ్,మండల నాయకులు చేరుకురి నర్సయ్య,రెడ్డబోయిన రవి,ఎండి రియాజ్, గ్రామశాఖ కార్యదర్శి అమృ,లావుడియా కిషన్,నుకల వీరయ్య,తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం**

నిజామాబాద్, జూలై 02 :( విజన్ ఆంధ్ర) పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే,



వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

## జూరాల పరివాహక ప్రాంతంలో రెండు నెలల చేపల వేట నిషేధం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 02,(విజన్ ఆంధ్ర):జూరాల జలాశయాలలో చేపల వేట చేసే వివిధ గ్రామాల మత్స్యకారులు లైసెన్సుదారులకు రెండు నెలలపాటు చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సయ్యద్ అతీక్ ఉర్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెండు నెలల సమయంలో చేపలు తమ సంతతిని పెంచుకునే నిమిత్తం ప్రత్యుత్పత్తి చేస్తాయన్నారు. దీనిని ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవి నాయక్


నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జూన్ 02 బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్ గారుగ్రామంలోని గర్భిణీ స్త్రీలు పిల్లల కు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందుతున్నావా లేవా అని తెలుసుకోవడం జరిగింది. రికార్డులను పరిశీలించారు అదేవిధంగా షుగర్ బిపి పేషెంట్లకు అందుతున్న సేవలు గురించి హారా తీశారుఅదేవిధంగా స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2025 గురించి ఆరా తీశారు జూన్ 16 నుండి జూలై 31 వరకు నిర్వహించే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించడం జరిగిందిఈ సందర్భంగా 0 నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ముందస్తుగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను %ఆ% 14 జింక్ మాత్రలను అందజేయాలని సూచించారు అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ జింకు కారణాలు



ఏర్పాటు చేయాలని సూచించారుఅదేవిధంగా 10 నుండి 12 కుటుంబాలను ఒక దగ్గర సమావేశపరిచి డయేరియా నివారణ పరిశుభ్రమైన నీరు చేతుల పరిశుభ్రత ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానం వయస్సును బట్టి ఎంత పరిమాణం ఇవ్వాలో ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారుఅన్ని అంగన్వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలల్లో కళాశాలలో హ్యాండ్ వాష్ డిమానిస్ట్రేషన్ చేసి చూపించాలని తెలియజేశారులిబహిరంగ మలవిసర్జన నష్టాలు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించవలసిన ఆవశ్యకత గురించి అవగాహన కలిగించాలని సూచించారుస్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు ముఖ్యంగా వర్షాకాలంలో నీటి వల్ల వచ్చే టైఫాయిడ్ జాండీస్ నీల విరేచనాల గురించి వివరించారుమరియు దోమల వల్ల కలిగే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపు వ్యాధులు వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత కాపాడుతూ ప్రతి ఒక్కరూ సుఖమయ జీవితం గడపాలని తెలిపారు ప్రతి శుక్రవారం పొడి దినం (డ్రై డే) ప్రతి ఒక్కరూ నిర్వహించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో ఎంపీహెచ్వో బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ మల్లిక ఆశా వర్కర్లు జయమ్మ పార్వతి విజయ లీల వరలక్ష్మి శమేం పాల్గొన్నారు

## విత్తన, ఎరువుల దుకాణం డీలర్లకు సమావేశం

మధిర, ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర) ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి.పుల్లయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనములు,ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు అలానే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకు అందించాలని తెలిపారు. నిబంధనలను పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను పైపాటుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మధిర విజయచంద్ర మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు.అలానే జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు పాటించాలని డీలర్లకు హెచ్చరించారు.రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించి రైతులతో పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రయోజనాలను ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సహజసిద్ధంగా పచ్చిరొట్ట వాడకం వలన భూమిలో నత్రజని భాస్వరం పొటాష్ నిలువలు పెరుగుతాయని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉంటుందని పచ్చిరొట్ట వేసి కలియ దున్నడం వల్ల రసాయనకి ఎరువులు వాడకం తగ్గుతుందని మరియు భూసారం పెరుగుతుందని వివరించారు. రైతులందరూ నానో డిఏపి, నానో యూరియా పై పాటుగా వాడకం చేయాలని సూచించారు.దానివల్ల యూరియాలోని నత్రజని సమర్థవంతంగా పంటలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు మరియు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ , ఆత్మ కమిటీ సభ్యులు గోపాలరావు , డీలర్లు, ఏఈఓలు టి.జిష్ణు,కే గురుమూర్తి, రైతులు పాల్గొన్నారు



## నూతన అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం

**– ధీమా వ్యక్తం చేసిన భాజాపనేత డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి**



చేవెళ్ల,జులై 02 (విజన్ ఆంధ్ర):బిజెపి అగ్రశ్రేణి నాయకత్వం తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రామ చందర్ రావు ఏకగ్రీవంగా నియమించడం పట్ల చేవెళ్ల భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన చేవెళ్ళ లో విలేకరులతో మాట్లాడుతూ... ఏబీవీపీ నాయకుడిగా ప్రముఖ న్యాయవాదిగా, ఎన్నో సేవలు అందించారని తెలిపారు. రామచందర్ రావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామ్ చందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో బిజెపి మరింత బలపడుతుందని రాబోయే ఎన్నికలలో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని విశ్వాసం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని వైభవ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు ప్రశాంత్ రెడ్డి చేసింది ఏమీ లేదు

**బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి**

నిజామాబాద్ జులై 02:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ పదేళ్ల బీఆర్ఎస్?? ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ప్రశాంత్?రెడ్డి రైతులకు చేసిందేమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు బోర్డును పదేపదే అవహేళన చేస్తూ మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, కవితలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.176 మంది పోటీ చేసి కవితను ఓడగొట్టారుగతంలో 176 మంది పసుపు రైతులు ఎన్నికల్లో పోటీ చేసి కేసీఆర్ బిడ్డ కవితను ఓడగొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియడం లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఇప్పటికీ లెటర్ ప్యాడ్ లేదని ఎద్దేవా చేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి క్యాంప్ కార్యాలయం ఎక్కడుందో కార్యకర్తలకే తెలియదన్నారు. కాంగ్రెస్? పాలనలో ఏర్పడిన జాతీయ బోర్డులకు జిల్లా



నుంచి ఒక్క ఛైర్మన్?ను అయినా నియమించారా అని ప్రశ్నించారు. రూరల్ క్యాంపు కార్యాలయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారితే ప్రజలకు ఉపయోగపడే విధంగా బీజేపీ చేసిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలంరాజు తదితులు పాల్గొన్నారు.

# వెనుకబడిన ప్రాంతంలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయండి

**అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు కే బ్రహ్మం**

సంగారెడ్డి జిల్లా జులై 02: (విజన్ ఆంధ్ర) సంగారెడ్డి జిల్లాకు మంజూరైన నవోదయ కేంద్రీయ విద్యాలయం ను సంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన వట్టుపల్లి లేదా నిజాంపేట మండలాలలో ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంత పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో అల్లాదుర్గం అసెంబ్లీ కమిటీ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం మాట్లాడుతూ చేయడమే కాకుండా ఈ ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. ఇప్పటికే ఉమ్మడి పుల్కల్ మండలంలో జేఎన్టీయూ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ స్కూల్, మోడల్ స్కూల్, తదితర గురుకుల విద్యాలయాలు ఒకే చోట ఉన్నాయని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నవోదయ కేంద్రీయ విద్యాలయాన్ని కూడా అక్కడే ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అందోల్ నియోజకవర్గం వట్టుపల్లి రేగోడు అల్లాదుర్గం, టేక్మాల్, రాయికోడ్ , నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట, కంగ్టి, కల్హేర్ నిజాంపేట్, మనూర్, సిర్గాపూర్, నాగలిగిద్ద తదితర ప్రాంతాలలో ప్రభుత్వ కేంద్రీయ విద్యాలయాలు లేకపోవడంతో ఈ ప్రాంతాలు వెనుకబడి పోతున్నాయి. అభివృద్ధి అనేది ఒకే చోట కాకుండా అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి అన్ని ప్రాంతాలు అన్ని అభివృద్ధికి నోచుకునే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను కోరడమే కాకుండా మా వంతుగా న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ ఇట్టి కేంద్రీయ విద్యాలయాన్ని వట్టుపల్లి లేదా నిజాంపేట మండలాల్లో ఏర్పాటు అయ్యేవిధంగా కృషి చేయాలని డిమాండ్ చేస్తారు.

## పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మొదటి రోజు డిగ్రీ పీజీ కళాశాలల బంద్ విజయవంతం




నిజామాబాద్ జులై02:( విజన్ ఆంధ్ర)పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త డిగ్రీ ,పీజీ ఇంజనీరింగ్ కళాశాలల మూడు రోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలో గిరిరాజ్ కాలేజ్ , నిశిత,నలంద,ఎస్ ఎస్ ఆర్, గౌతమి, కేర్ ,కళాశాలలు బంద్ చేయటం జరిగింది మరి కొన్ని కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం వలన పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఉంటున్నాయని, ఉన్నత చదువులకు పేద విద్యార్థులు దూరం అవుతున్నారని,ఫీజు రియంబర్స్మెంట్ పథకన్నీ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు రీయంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనలో ఉందని,ఇంజనీరింగ్ కళాశాలల బి కేటగిరి సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని డోనేషన్స్ తీసుకునే కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు మనోజ్,హుస్సేన్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, కృష్ణ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ, జులై 02 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు.బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40%, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని , మొదటి దశలో 5190 కోట్లతో, రెండవ దశలో 7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా 15 వేల కోట్ల రూపాయలతో, మొత్తం 29 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈల నియామకానికి టీజిఎస్పీస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 12000 కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ శాఖ ల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య , ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమతో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారుజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వరరావు ఈ ఈ లు,డి ఈ లు,అసిస్టెంట్ ఇంజనీర్లు ,తదితరులు ఉన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..

### – ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
### – సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా జూలై 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఫోన్ ద్వారా తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపు, వనపర్తి జిల్లా కేంద్రం చుట్టూ అభివృద్ధి చేసే విధంగా చర్యలు, పీర్లగుట్ట చదును, లాంటి అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకోవడం అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు తనను ఒక కుటుంబ సభ్యుని లాగా భావించాలని తనతో నేరుగా మాట్లాడి సమస్యలను వివరించవచ్చునని ఆయన సూచించారు.

# పిల్లల పరివర్తనలో మార్పు తీసుకురావడమే లక్ష్యం

### – గిరిజా ప్రీతీ, జేజేబీ మెంబెర్



వనపర్తి జిల్లా జూలై 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మైనర్ పిల్లలకు సంబందించిన అన్ని రకాల కేసుల్లో తగిన కౌన్సిలింగ్ ఇచ్చి వారి పరివార్తనలో తగిన మార్పు తీసుకురావడమే జూవేనిల్ జస్టిస్ బోర్డు(బాలల న్యాయస్థాన బోర్డు) ముఖ్య ఉద్దేశం అని ఆ బోర్డు వనపర్తి శాఖ మెంబర్ గిరిజా ప్రీతీ అన్నారు. బుధవారం నూతనంగా నియమితులైన వనపర్తిలోని జేజేబీ చైర్మన్, జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కార్తిక్ రెడ్డిని ఆమెతో పాటు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ ప్యానెల్ అడ్వకేట్, వాలంటీర్లు మర్యాద పూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూచట్టంతో విభేదించిన పిల్లల పరివర్తనలో మార్పు తీసుకురావడ కోసం ప్రత్యేకంగా జేజే బోర్డు ఏర్పాటు అయిందని వివరించారు. ఇందుకోసం జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానెల్ అడ్వకేట్ గా దేగల కృష్ణయ్య, పారా లీగల్ వాలంటీర్లుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసరెడ్డి, మద్దిలేటి నియమితులయ్యారని పేర్కొన్నారు. ప్రతి బుధవారం వనపర్తి లో ని బాల రక్ష భావన్లో కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా పిల్లలకు సంబంధించిన 63 కేసులున్నాయని వీటిని త్వరలో జే జే బోర్డు పరిష్కరిస్తుందని చెప్పారు

# జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్

### 2025 కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్
### పాల్గొన్న నిజామాబాద్,జగిత్యాల్,నిర్మల్, అదిలాబాద్ పోలీస్ సిబ్బంది

నిజామాబాద్ జులై 02:(విజన్ ఆంధ్ర)పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 కార్యాక్రమం నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలు పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు నిర్వహించారు.ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి , పనిలో పోటీతత్వం అలవాటుపడు తుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్ , ఫొరంసిక్ , ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల అనేదాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో సైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టగేషన్,కంప్యూటర్స్,డాగ్ స్క్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ,ఎక్స్ ప్లోజింగ్ ,నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్,తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగిందిలి. ఈ ఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను, సైన్స్ను ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ .ఆర్ ) రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, జగిత్యాల్ , నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ సి.ఐల ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కల్లెక్టర్ సమీక్ష



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు ఆయిల్ పామ్ సాగుకై నిర్దేశించిన 1500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యాన్ని సాదించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కల్లెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దిశించబడిన 1500 ఎకరాల లక్ష్యం కు గాను, ఇప్పటి వరకు 438.50 ఎకరాలకు, పరిపాలన మంజూరి చేసి 55 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను నాటడము జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల సాగు పై రాష్ట్ర ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు సమిక్షిస్తునట్లు ఆమె తెలిపారు. ఉద్యాన శాఖలో ఫీల్డ్ సిబ్బంది లేకపోవడముతో మండల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ లెవెల్ సహాయముతో ఆయిల్ పామ్ రైతుల గుర్తింపు చేపట్టేందుకు సమావేశంలో చర్చించి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎకరాకు సుమారుగా 50 వేల రూపాయల వరకు, మొక్కలపైనా, డ్రిప్ పైన, 4 సంవత్సరాల వరకు అంతర పంట మెయింటెనెన్స్ కు సబ్సిడీ రూపేణా ప్రభుత్వం నుండి సహాయం లభిస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పై అవగాహనా కల్గించి పంట మార్పిడిగా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ, జోనల్ మేనేజర్ , ఏరియా మేనేజర్ , ఫీల్డ్ సిబ్బంది , లక్ష్యం సాధించే విధంగా కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో 2021 సంవత్సరం లో నాటిన ఆయిల్ పామ్ తోటల నుండి, ఆయిల్ పామ్ తాజా గెలల దిగుబడులు మొదలయ్యాయని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 250 ఎకరాలలో 37 మంది రైతుల నుండి 410 టన్నుల గెలలను ఆయిల్ పామ్ కంపెనీ వారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేశారని వివరించారు. ప్రభుత్వం ప్రతి నెల ఒక ఫార్ములా ప్రకార%శీ% అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్ ధరలను అనుసరించి రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేయాల్సిన ధరలను నిర్ణయిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం లో కూడా పని దినాలు, కొంత నగదు సబ్సిడీ తో ఆయిల్ పామ్ తోటలు నాటుటకు ప్రొత్సాహాక%శీ% కల్పిస్తునట్లు తెలిపారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధాన%శీ% తో మొక్కల సరఫరా, మొదటి 4 స%శీ%వత్సరాల వరకు అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా కట్టించి, జిల్లా కు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశ%శీ%లో ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు రామ లక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి కె.వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ ఉద్యాన అధికారులు, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# చెర్లగూడ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలి

### – 3 సంవత్సరాలు అయిన పూర్తికాని వంతెన
### – మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు.




షాబాద్: జులై 2 (విజన్ ఆంధ్ర)షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండడంతో గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ అంతే కాకుండా ఆ బ్రిడ్జిని మరియు వివిధ రోడ్లను అన్నింటిని కలిపి శంకుస్థాపన చేసి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న అప్పటి నుండి ఇప్పటి వరకు 30 % కూడా పనులు పూర్తి కాకపోవడంలో జాప్యం ఏమిటో అర్థం కావడం లేదనీ మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చోక్కంపేట ఆంజనేయులు అన్నారు.నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయిన్నప్పటికి బ్రిడ్జి మరియు రోడ్ల పనులు ముందుకు సాగడం లేదు అంటే అధికారుల నిర్లక్ష్యం ఉందా, లేకపోతే రాజకీయాల ప్రభావమా అనేది అర్థం కాకుండ ఉందని,మూడు సంవత్సరాల క్రితం నాడు చెర్లగూడ బ్రిడ్జి, షాబాద్ మెయిన్ రోడ్డు నుండి అప్పల్లిగూడ రోడ్డు, చెర్లగూడ నుండి చెరువు కట్ట వరకు రోడ్డు మొత్తానికి కలిపి 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినప్పటికీ ఇంత కాలయాపన జరుగడానికి కారణాలు ఏమిటనేది గ్రామస్తులకు అంతు చిక్కడం లేదని అన్నారు.అంతే కాకుండా వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామ ప్రజలకు విద్యార్థులకు, రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కాబట్టి ఇప్పటికైనా సంబందించిన అధికారులు స్పందించి చెర్లగూడ బ్రిడ్జి అలాగే రోడ్లకు సంబందించిన ఏర్పాటు పనులను వేగవంతం చేయాలనీ లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా గ్రామ ప్రజలందరిని చైతన్యం చేసి బ్రిడ్జి మరియు రోడ్లను పూర్తి చేసేవరకు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజు తేదీ ప్రకటన



నిజామాబాద్ జులై02:( విజన్ ఆంధ్ర)తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ మొదటి, మూడవ, ఐదవ,ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్స్ రెగ్యులర్ (థియరీ,ప్రాక్టికల్) బ్యాక్ లాగ్ పరీక్షలు ఎం ఏ./ ఎమ్మెస్సీ./ ఎమ్మెస్ డబ్ల్యూ./ ఎం. కాం ./ ఎంబీఏ./ ఎంసీఏ./ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్( ఏపీ ఈ./ఐ ఎం బి ఏ./ ఐపిసిహెచ్./ ) ఎల్ ఎల్ బి, రెండవ,ఆరవ సెమిస్టర్ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్( ఐ ఎం బి ఏ) ఎనిమిదవ మరియు పదవ సెమిస్టర్ మరియు బి.ఎల్ఐ.ఎస్సి. మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షల ఫీజు అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 వరకు 100 రూపాయల అపరాధ రుసుముతో తేదీ 18 వరకు చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్ తెలిపారు.పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

## జులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### ఎం శివ కుమార్



నిజామాబాద్ జులై 02:(విజన్ ఆంధ్ర)జూలై 9న సార్వత్రిక సమ్మెలో భాగం అవుతున్నందున, ఆరోజు సమ్మెకు సంబంధించిన నోటీసును శ్రద్ధ నంద్ గంజిలో గల కూరగాయల హమాలి వర్కర్స్ యూనియన్, నైట్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్, మల్లె హమాలీ సంఘం వెజిటబుల్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు మార్కెట్ కమిటీ సెక్రటరీకి ఇవ్వడమైనది. ఇందులో పాల్గొన్న వారిలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. శివకుమార్, కూరగాయల హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు లతో పాటు నాయకులు రయీస్, షేక్ అహ్మద్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎం శివకుమార్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో గల కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని, అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని, 44 చట్టాలను నాలుగు కోడులుగా మార్చడం వల్ల కార్మికుల ప్రయోజనాలను విస్మరించినట్లు అయిందని తెలిపారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కు, ఇతర కార్మిక సంక్షేమ హక్కులు నిర్వీర్యం చేయబడ్డాయని, కార్మిక శాఖ ను యాజమాన్యాల అనుకూలంగా కార్మికులను వేధించే విధంగా ఈ నాలుగు లేబర్ కోడులు రూపొందించాలని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు జాతీయస్థాయిలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపులో భాగంగా జులై 9 నాడు జరిగే సమ్మెలో పాల్గొంటామని అందుకోసమే మార్కెట్ కమిటీ కి సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎం శివకుమార్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ బ్లడ్ సెంటర్ లో రక్తదానం



వనపర్తి జిల్లా జూలై 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిఎస్ ఆర్ఎంఓ రెడ్డి కుమారి కోడలు సంహిత రెడ్డి, వనపర్తి మేజిస్ట్రేట్ / జూనియర్ సివిల్ జడ్జి, కార్తిక్ రెడ్డి సతీమణి నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం వనపర్తి జనరల్ ఆస్పత్రి బ్లడ్ సెంటర్ లో రక్త దానం చేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జ్యోతి, పిఆర్వో వాకిటి రమేష్, వహిదా, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ లోపాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే


దేవరకద్ర (విజన్ ఆంధ్ర) దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో సతీసమేతంగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలో మహిళలకు పెద్దపీత వేస్తూ వారిని లక్షధికారులను, కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నాం.సమాజంలో సగభాగం ఉన్న మహిళలు సాధికారత సాధించే లక్ష్యంగా, ప్రజా ప్రభుత్వం అనేక ప్రణాళికలు తీసుకొని ముందుకు వెళుతున్నది. గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 65 లక్షల మంది ఉన్న డ్వాక్రా మహిళా సభ్యులను కోటి వరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యం. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించాలని మా ప్రభుత్వము ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తుంది. మహిళా సమాఖ్యల వ్యాపార వృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి బజార్ ను ప్రారంభించింది. మహిళా సాధికారతలో భాగంగా మన ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పగించింది. ఇందిరా శక్తి పథకం'లో పెరటికోళ్ల పెంపకం, ఇందిరా డెయిరీ, మిల్క్పార్లర్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళ క్యాంటీన్, పెట్రోల్ బ్యాంకులు, తదితర వినూత్న పథకాలతో మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తున్నాం. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో రాణించాలి. అనంతరం మహిళా సంఘాలకు కోటి రూపాయల ఋణము కు సంబంధించిన చెక్కును పంపిణీ చేశారు. తదనంతరం ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే



యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# నెగెటివ్ ప్రచారానికి చెక్

## మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు



నెగెటివ్ ట్రోలింగ్ని, ఫేక్ రివ్యూస్ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్దతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్


లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్దపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్టులను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.




# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్కు సంబంధించి మరిన్ని అప్డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.




# విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్టైనర్గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.

## వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన గుడిపల్లి పెంట రెడ్డి

- నియోజకవర్గంలో క్రీడలను అభివృద్ధి చేయాలి



షాబాద్: జూలై 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు,యువజన మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా.వాకిటి శ్రీహరి ని యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం మాజీ అధ్యక్షులు గూడుపల్లి పెంట రెడ్డి ఎల్బీ స్టేడియంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నియోజక వర్గంలో క్రీడలను అభివృద్ధి చేయడానికి అవసరమైన కృషి చేయాలని కోరారు.అలాగే నియోజక వర్గంలో అన్ని మండలాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని అన్నారు.యువతి యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఈ క్రీడ మైదానాలు చాలా కీలక పాత్ర వహిస్తాయి అన్నారు.గ్రామ స్థాయి నుంచి వివిధ స్థాయిలలో క్రీడ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.యువకులు క్రీడలపై ఆసక్తి కనబరిచే విధంగా క్రీడ పరికరాలను అందించి వారిని ప్రోత్సహించాలన్నారు.అలాగే రైతులకు ప్రోత్సాహకాలు అందించి డైరీ ఫామ్ ను అభివృద్ధి చేయాలన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గ గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

- సూర్యోదయం కాకముందే మద్యం విక్రయాలు
- బెల్ట్ షాపుల దందా కొనసాగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు?
- నెలల వారీగా మామూలు మత్తులో అధికారులు?
- మద్యం మత్తులో ఇండ్లలో గొడవలు
- బెల్ట్ షాపులు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి




గజ్వేల్, జూలై 02 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉదయం 6 గంటల నుంచి మొదలుపెడితే రాత్రి ఒంటిగంట వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వం అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయి కానీ బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. పట్టణ ప్రాంతాల్లో వైన్ షాపులు రాత్రి 10 గంటలకు మూసివేస్తే బెల్ట్ షాపులు మాత్రం మధ్య రాత్రి వరకు ఎలాంటి మందు కావాలన్నా లభిస్తుంది. పట్టణ కేంద్రంలోని గ్రామాలలో కొంతమంది పేరుకు కిరాణా దుకాణం నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాపుల్లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక వైన్ షాప్ అనే విధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇండ్లల్లో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది. గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుందని, గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహించడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా గ్రామంలో మద్యం అమ్మకూడదని, అమ్మిన వారికి జరిమానా విధిస్తామని తీర్మానం చేసుకున్న విషయం చూశాం. కానీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. మండలాల వ్యాప్తంగా ప్రతి బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ అధికారులు అండదండలతో మండలాల్లో గ్రామ గ్రామాన బెల్టుషాపులు నిర్వహిస్తూ వైన్ షాపులు తలపించే విధంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు కానీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలంటూ చాలా చోట్ల మహిళలు నిరసన వ్యక్తం చేస్తున్న కానీ నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ, మండల ప్రజలు కోరుతున్నారు.

## జన్మదిన వేడుకల్లో హస్తం నేత కత్తితో హల్ చల్ ...

బహిరంగ ప్రదేశాల్లో మారణయాదాల ప్రదర్శన....



మేడిపల్లి,జూలై2(విజన్ ఆంధ్ర) : జన్మదిన వేడుకల సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ నేత చేసిన ప్రవర్తన సంచలనం సృష్టించింది.వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ భర్త దానగళ్ల యాదగిరి మంగళవారం రోజు తన పుట్టిన రోజు సందర్భంగా తన అనుచరులతో బహిరంగ ప్రదేశంలో మారణాయుదాలను ప్రదర్శిస్తూ చేసిన నృత్యం వివాదస్పదమైంది.ఈ విడియో సామాజిక మద్యమాలైన వాట్సాప్ గ్రుప్ ల్లో విపరీతంగా వైరల్ కావడంతో అలార్ట్ అయిన పోలీసుల దర్యాప్తు చేపట్టారు.పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారా .....? అధికార పార్టీ నేత కాబట్టి లైట్ గా తీసుకుంటారా వేచి చూడాలి.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

- సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్, 02 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 17 వ వార్డు లో మహతి ఆడిటోరియం వెనకాల ముట్రాజ్ పల్లి రోడ్ పక్కన బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వం అని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, 17వ వార్డు ఇన్చార్జి జాకీర్ షరీఫ్, టౌన్ ప్రెసిడెంట్ మునగ రాజు,



నక్క రాములు ఆంజనేయులు, జహంగీర్ భాయ్, మండల ప్రెసిడెంట్ సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటుక శ్రీను, అజార్, శివులు, హసన్, ఉడెన్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

భూమి సునీల్ ను కలిసిన సిరికొండ వాసులు



నిజామాబాద్ జులై02 ( విజన్ ఆంధ్ర): ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉండి నేటి వరకు పట్టాలు పొందని ఎంతోమంది గిరిజనులకు గత ప్రభుత్వం పోడుపట్టాలు ఇచ్చిందని కానీ ఇంకా లబ్ధి చేకూరని రైతులు గిరిజనులు చాలామంది ఉన్నారని వారందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని ఎస్టీ కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాద్ భూమి సునీల్ ని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చలు జరుగుతున్నాయని భూభారతిలో భాగంగా పూడు పట్టాలు లేని వారు దరఖాస్తులు చేసుకున్నారని 2014 కి ముందు ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న వారికి తప్పక పోడు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని సిరికొండ మండలం జంగిలోడి తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బుక్య గంగాధర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి



నిజామాబాద్, జూలై 02 :( విజన్ ఆంధ్ర) రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి

లోకల్ బాడీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు.....



నిర్మల్ జూలై 2 ( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఈనెల 4న హైదరాబాద్ కు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రానున్నారని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్ భూపాల్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు నివాసంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ లెవల్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నియమితులైన కార్యవర్గ బాధ్యులతో నిర్వహించే సమావేశంలో ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



గజ్వేల్ నియోజకవర్గం, 02 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రానికి చెందిన ఆగనోళ్ళ సత్తయ్య అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించి తక్షణ సహాయంగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గిరి జనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పి.ఎం. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 25 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్ తెలిపినారు. ఈ సధస్సులలో భాగంగా గురువారము మహమ్మదాబాద్ మండలం లోని సంగయ పల్లి గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గోని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ మరియు దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పై అవగాహన కల్పించారు. అలాగే కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి లేని వారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్, కాల్వ భాస్కర్, ఎస్బిహెచ మహమ్మదాబాద్, మేనేజర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి కీర్తి , అధికారులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కొన్ని వస్తువులపై జిఎస్టీ భారం తగ్గింపు

ప్రభుత్వ యోచనలో ఉన్నట్లు సమాచారం




న్యూఢిల్లీ,జులై2 : ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, డుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు మరియు వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళ్లు, రూ. 1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి. మరోవైపు, ప్రభుత్వం సరళీకృతమైన, సులభంగా పాటించే జీఎస్టీని కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ చర్యల వల్ల ప్రభుత్వంపై రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల వరకు భారాన్ని మోపుతుందని తెలుస్తోంది. అయితే, వినియోగం పెరిగితే జీఎస్టీ వసూళ్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది. మరోవైపు, కేంద్రం ఈ చర్యలకు ఒప్పుకున్నా రాష్ట్రాలు ఏ విధంగా భావిస్తాయనేది చూడాలి. ఉ:ప కింద, రేటు మార్పులకు కౌన్సిల్ నుండి ఆమోదం అవసరం. ఇప్పటి వరకు జీఎస్టీ కౌన్సిల్ చరిత్రలో ఒకసారి మాత్రమే ఓటింగ్ జరిగింది. ప్రతీ నిర్ణయం కూడా ఏకాభిప్రాయం ప్రకారమే తీసుకుంది. ఈ నెల చివర్లో జరిగే 56వ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.